# న్యాయ నిర్ణయం

జనం కోలాహలంగా గుమిగూడి ఉన్నారు. ఇసుక వేస్తే రాల నన్నంత జనం. అస లంతమంది ఆ హాలులో ఎలా పట్టారో అంచనా వెయ్యటం కష్టం. అంత వింతైన విషయ మేమో! జనం అంతా జరగబోయే దాన్ని గురించి, జరిగిన దాన్ని గురించి ఆలోచిస్తున్నారు. అది ఒక కోర్టు హాలు.

జడ్జిగారు రావటానికి టైము ఉన్నట్లు ఉంది. జనంలో ఓర్పు, సహనం నశించినట్లు వారి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు చెబుతున్నాయి. ఇదేమీ పట్టించుకో కుండా ఉన్నది ఇద్దరే ఇద్దరు నేరస్థులు. చూస్తుంటే వాళ్ళకి జరగబోయే దాన్ని గురించి చింత ఉన్నట్లు లేదు. ఇద్దరు తండ్రీ కొడుకులే కాని, వారి మధ్య మౌనం ప్రదక్షిణం చేస్తోంది. తుఫాన్ రావటానికి ముందు ఉండే నిశ్శబ్ద వాతావరణం లాగా వారి మధ్య మౌనం తాండవిస్తోంది.

కోర్టు అంతా అలజడిగా ఉంది. జనం ఎవరి ఊహకు తగ్గట్టు వారు శిక్ష అంచనా వేస్తున్నారు. ఎవరి నిర్ణ యం అయినా, శిక్ష కఠినమైనదే అన్నట్లుగా ఉంది. వాళ్ళు అంతగా అంచనా వెయ్య గలుగుతున్నా రంటే తప్పు సామాన్యమైనది కాదేమోనని విచిత్ర మేమంటే అది జడ్జిగారి ఫామిలీకి సంబంధించిన కేసు.

"రాములు అనే వ్యక్తి జడ్జిగారి భార్యను పట్టపగలు వారి ఇంటి ముందు అగౌరవ పరచటం, అతని కొడుకు శేఖర్ ఆ రోజునే జడ్జిగా రమ్మాయిని మాన భంగం చెయ్యటం, ఆ జడ్జిగారే కేసు విచారణ చెయ్యటానికి ఉద్యుక్తు లయి నట్లు..." పేపర్లో వచ్చిన వార్త ప్రజ అందరిని చకితులని చేసింది.

• • •

ప్రజల ఓరిమి ఇక పరీక్షించవద్దు అంటున్నట్లుగా కోర్టు గంట మోగిన తక్షణమే జడ్జిగారు కోర్టులో ప్రవే శించారు. వారి వదనం చూస్తుంటే నిర్మలంగా, అన్నింటికీ తాము అతీతులు అన్నట్లుగా ఉంది. జడ్జిలో ఉండే ధైర్యం, హుందాతనం ఆయన ముఖంలో ఉట్టి పడుతున్నాయి. వారిని చూసిన ప్రజ లకు కొంత ఆగ్రాణంగమే కలిగింది.

జడ్జి "ఆర్డరు, ఆర్డరు" అనటంతో కోర్టు హాలు అంతా నిశ్శబ్దత అవతరించు కుంది. ఆజ్ఞ మేరకు ముద్దాయిల నిద్దరిని కోర్టులో హాజరు పరిచారు.

"మొదటి కేసు ముద్దాయి తనపై ఆరోపించబడిన నేరాన్ని తాను చేసి నట్లుగా అంగీకరించటంతో ఈ కేసుపై ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంకేమీ అవసరం లేదని శిక్ష విధించ వలసిందిగా కోర్టు వారిని విన్నవించుకుంటున్నాను" అంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముగించారు.

"రెండవ కేసు ముద్దాయి తను చేసిన నేరాన్ని మనస్ఫూర్తిగా ఒప్పుకుంటు న్నందున కోర్టు వారు శిక్ష విషయమై విచారించ వలసిందిగా మనవి చేసుకుంటు న్నాను."

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముగించ గానే జడ్జి శిక్షలను వినిపించారు. "మొదటి కేసు నిందితుని వయస్సును బట్టి, అతను మనస్ఫూర్తిగా చేసినది నేరంగా అంగీకరించటంతో అతనికి వంద రూపాయలు జరిమానా, నిందితుని విడుదలకు ఉత్తర్వులు జారీ చేయుటమైనది." శిక్ష విన్న జనం అంతా ప్రాణ్ణడిపోయారు.

"రెండవ కేసు ముద్దాయి, శేఖర్, తను చేసిన పని నేరంగా ఒప్పుకున్నా, కొన్ని విషయాలు గమనించ వలసింది. అతను మానభంగం చేసిన అమ్మాయి అతను చదివే కాలేజీ విద్యార్థినియే. వారిరువురి మధ్య పరిచయ మున్నట్లుగా ప్రాసిక్యూషన్‌లో ఇవ్వబడింది. పోతే ఈ కేసు తల్లిదండ్రుల ప్రమేయం లేకుండా రావడం అసమంజసంగా ఉంది. పైగా వా రిరువురు అవివాహితులు. ఇది వారి భవిష్యత్తుకి సంబంధించిన విషయం. ఈ కేసు విషయమై కోర్టు కన్నా తల్లి దండ్రులే సరిగా విచారించి పరిష్కరించ గలరని నిందితుని విడుదలకు ఉత్తర్వులు జారీ చేయుటమైనది." జడ్జిగారు నిశ్చలం గానే ముగించారు.

జనం అందరిలోను అలజడి ప్రారంభ మయింది. అసలు వారు విన్నది కలో, నిజమో! అన్నట్లుగా ఉంది. వాళ్ళు ఆశించిన శిక్షలు విధించక పోవడంతో జనంలో కొందరు అశాంతికి, కొందరు ఆశ్చర్యానికి గురి అయ్యారు. వారందరి కన్నా ఎక్కువ విస్మయం వ్యక్తులు ముద్దాయి లిద్దరు. కోర్టు ముగియ టంతో జనం అంతా అసంతృప్తిగా బయటికి పోయారు. ముద్దాయి లిద్దరు చేష్ట లుడిగినట్లుగా నిలబడి పోయారు. వారి మౌనం వెనుక ఉన్న అగ్ని గుండం అంతా ఒక్కసారిగా పగ్గారి, ఆవిరి అయి కన్నీటి బిందువులయి కాలవగా మారింది.

## అందరికి ఒక్కటే!


### చందు సరోజినీదేవి

అది కిందటి ఆదివారం రోజు రాత్రి ఏడు గంటల ప్రాంతంలో రాములు భార్య జానకి వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఇంటికి తిరిగి వస్తోంది. దారిలో లైట్లు లేకపోవటం, ఒంటరిగా రావటం గమనించి నించినట్లు, ఒక వ్యక్తి వయస్సుతో పని లేదన్నట్లు జానకిని నానా రభస చేశాడు. అవతలను పరిసరాల్ని గుర్తించే పరిస్థితిలో లేడు. అతను చూడడానికి చాలా ఉన్న వాడి లాగానే ఉన్నాడు. దానికి సాయుల్ని అతను వేసుకున్నాడేమో ఆతని లోని వ్యక్తిత్వాన్ని సవాల్ చేసింది.

జానకి అరుపులు విని చుట్టుపక్కల ఇళ్ళ నుండి జనం పోగయి జానకిని రక్షించారు కాని, అతన్ని ఏమీ చెయ్యలేక పోయారు. కారణం అతను పేరు మోసిన జడ్జి బావమరిది కావడమే!

ఎంత సేపటికి తల్లి రాకపోవటంతో శేఖర్ వెదుక్కుంటూ బయలు దేరాడు. గుంపుని చూసి పరిస్థితి అర్థం చేసుకుని, క్రోధంతో మండిపోయి పోలీసు రిపోర్టు ఇచ్చాడు. ఆ వ్యక్తిని వెంటనే అరెస్టు చేసినా బెయిల్ మీద బయటికి వచ్చాడు. మరునాడు కేసు కోర్టుకి తరలింది శేఖర్ పట్టుదల మీద.

కేసు విచారించిన జడ్జి ఆ వ్యక్తి తాగి ఉన్నందున పరిస్థితిని గమనించలేక తప్పు చేశాడని, ఏదైనా తాగి గొడవ చెయ్యటం పబ్లిక్ న్యూసెన్స్ అని, దానికి గాను వంద రూపాయలు జరిమానా



ఆ చీరల షాపులో వరసగా మూడురోజులూ ఎందుకు దొంగిలించావ్? మా ఆవిడకి చీర లొకపట్టాన నచ్చలేదండీ మరి—

చేసి నిందితుని విడుదలకు ఉత్తరువులు జారీ చేశారు.

కాని, తన భార్యను అవమాన పరచిన వ్యక్తిని కేవలం జరిమానాతో విడిచి పెట్టడంతో రాములు గుండె కోపావేశంతో వణికి పోయింది. ఇక శేఖర్ హృదయం తన తల్లికి జరిగిన అన్యాయానికి దహించుకు పోయింది. ఆసమయంలో తండ్రీ కొడుకు లిద్దరికీ జడ్జి అన్యాయం చేసినట్లుగా కనిపించాడు. దానికినిందితుడు జడ్జికి బావమరిది అవటమే కావచ్చు. "ఆ తప్పే తాము చేస్తే వచ్చే శిక్షేమిటో" అనే తలపు వారిలో కలగటంతో ఇంతకు పొల్చెద్దారు. కాని, తండ్రి కొడుకు లకు ఒకరి కోపాగ్ని వేరొకరికి తెలియక పోవటంతో ఇద్దరూ నిందితు లయ్యారు. ఆవేశంలో ఉన్న వారికి తాము చేస్తున్నది తప్పుగా, క్షమించ రానిదిగా కనపడ లేదు. కారణం అప్పుడు వాళ్ళ హృదయంలో ఉన్న బాధ దావాగ్ని లాంటిది. దాన్ని చల్లబరిచే ఉద్దేశంతో వాళ్ళుముందు వెనుకలు ఆలోచించ లేకపోయారు.

ఎంత కక్ష ఉన్నా, దైవభక్తు డైన రాములు తను అనుకున్నట్లుగా చెయ్య లేకపోయాడు. ఏదైనా జడ్జి భార్యను కొంత అగౌరవ పరచటంతో అక్కడి పని వాళ్ళు ఘానుకుని పోలీసు రిపోర్టు ఇవ్వ టంతో కేసు కోర్టుకి వచ్చింది.

నిజానికి శేఖర్, జడ్జిగా రమ్మాయి శశి ఒకే కాలేజిలో చదువుతున్నారు. వాళ్ళిద్దరి మధ్య ఒక విధమైన స్నేహం ఉంది. అది ఆత్మీయత కింద, ప్రేమ కింద చెప్పక తప్పదేమో! శేఖర్‌కి శశి పరిచయం గుర్తుకు రాగానే తళుక్కున ఒక ఆలోచన మెరిసింది. తన ప్రతీకారం తీరినట్లుగా ఊహించుకున్నాడు.

ఆ వాడు సాయంత్రం కాలేజీ అవగానే—శశిని, మాట్లాడా లంటూ కాలేజీ గ్రౌండ్సుకి తీసుకెళ్ళాడు శేఖర్. చీకటి పడేవరకు పిచ్చా పాటి మాట్లాడి, గ్రౌండ్ అంతా నిర్మానుష్యంగా కాగానే ఒక్కసారిగా శశిని తన కౌగిలో బంధిం చాడు. ఆతని బలం ముందు శశి ఆత్మ రక్షణా ప్రయత్నం విఫల మయింది. అయినా, శశి నివారించ లేదు. దానికి కారణం అతని మీద అనురాగం పెంచుకోవటమే కావచ్చు. కాని, శేఖర్ మాత్రం మానసిక క్షోభకి గురి అయ్యాడు. చివరికి కంపిత స్వరంతో శశితో మాట్లాడాడు. "క్షమించు, శశీ! ఒక కార్యార్థమై నేను నిన్ను బాంధించ వలసి వచ్చింది. దీనికి నీ సహాయం ఎంతైనా కావాలి. నువ్వు వెంటనే పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి నా మీద కేసు పెట్టు" అని కోరాడు. శశికి మొదటం ఇదేమీ అర్థం కాలేదు. చివరికి అతని ఆరాటాన్ని అర్థం చేసుకున్నట్లు, తన శేఖర్ కోసం అన్నట్లు అతను చెప్పినట్లు చేసింది.

• • •

గతం అంతా కళ్ళ ముందు తిరిగి తండ్రి, కొడుకులు పశ్చాత్తాప్త హృదయాలతో కుమిలి పోయారు. గదిలో అడుగులచప్పుడు విని తల ఎత్తి చూసి ప్రాణ్ణడి పోయారు. ఎదురుగా జడ్జిగారు, అతని భార్య, కూతురు శశి. ముందుగా రాములులో చైతన్యం కలిగింది. మనస్ఫూ ర్తిగా జడ్జిగారి కాళ్ళపై పడి పెదాల బిగువున "క్షమించండి" అని గలిగాడు. ఈ హఠాత్పరిణామానికి అందరు నిస్తు పోయారు.

జడ్జిగారు—"భలేవాడివి, రాములూ! ఇందులో నువ్వు చేసిన తప్పు ఏమీ కనపడలేదు. ఎప్పుడైతే మీ ఇద్దరి కేసులు కోర్టుకి వచ్చాయో నాకు అప్పుడే కేసు వెనక ఉన్న విషయం బోధ పడింది. అసలు ఆనాడే మీకు అన్నీ విపులంగా చెప్పకపోవడం నాదే తప్పు. అతన్ని నా బావమరిది అని శిక్ష వెయ్యక పోవడం కాదు. అతని భార్య మొన్నీ మధ్యనే పోయింది. ఆ బాధ భరించలేక తాగుడికి అలవాటు పడ్డాడు. ఆ తాగుడు మైకంలో ఏ ఆడవారు కనపడ్డా అందరినీ తన భార్యగానే చిత్రించుకుని గొడవ చేస్తుం టాడు. అయినా, పబ్లిక్ న్యూసెన్స్ కింద జరిమానా వేశాను. ఇక పోతే నీ కేసు క్షమార్హమైనా, శిక్ష వెయ్యక తప్పలేదు. శేఖర్ ఉడుకు రక్తం నీ కేమీ తీసిపోలేదు. ఆతనిపై కేసు బలంగా లేకపోవడంతో కేసు కొట్టేశాను. అయినా, న్యాయనిర్ణయం అందరికీ ఒక్కటే అన్నది మీరు తెలుసుకుని ఉంటే ఇంత జరగక పోను. ఇదిగో నీ విడుదలకు రసీదు. నువ్వు చెయ్యని నేరానికి నేనే కట్టాను" అంటూ సంతోషంతో అందించారు.

రాములికి ఇదేమీ కనపడటం లేదు. జడ్జి ఒక దేవుడు లాగ కని పించ సాగారు దేవు డంతటివానికా తాము ద్రోహం తల పెట్టిందని పశ్చాత్తాపంతో కుమిలి పోయారు. తను చేసింది క్షమార్హ మైనదైనా, శేఖర్ చేసింది ఎంత ఘోరం. ఒక చిన్నారి జీవితాన్ని సర్వ నాశనం చేశాడు. శేఖర్ చేసిన ద్రోహాన్ని తలుచు కున్న రాములు ముఖంలో రంగులు మారి పోగాయి.

"త్రాష్టుడా! దేవత లాంటి అమ్మాయి జీవితం సర్వ నాశనం చేశావు. ఛీ, నీలాంటి కొడుకు..." రాముల మాటలు పూర్తి చెయ్య నివ్వలేదు జడ్జి.

"రాములూ! జరిగిం దేదో జరిగింది. శశి నా కంతా చెప్పింది శేఖర్ నువ్వు ఈ కళ్యాణ్ని చెయ్యించా లని నా కోరిక" పూర్తి చేశారు జడ్జిగారు.

రాములికి ఆ క్షణంలో జడ్జి దంపతులు సాక్షాత్తు దేవతలుగా కనిపించారు.



రావే! రంగుల చిలకా!

చిత్రం—వంశం వేణు (గిద్దవావల్లి)